ఆర్టీపీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపం లోని ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులు తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ గత కొద్ది రోజులుగా ఉద్యమబాట పట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం వారు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కాలనీ గేటు వద్ద నుండి పవర్‌హౌస్ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. 163 జీవో ద్వారా శాశ్వత ఉద్యోగం ఇప్పించాలని వారు జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఈ సందర్భంగా వేడుకున్నారు. 12 రోజులుగా తాము నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పట్టించుకున్న నాథుడు లేడని వాపోయారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడలో లేవని వారు గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి మూడున్నర ఏళ్లు గడిచినా దిక్కులేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల ఉద్యమానికి ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు ప్రకటిం చారు. భవిష్యత్‌లో సమస్యల పరిష్కారంపై కొనసాగించే ఆందోళనలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులతో పాటు కాంట్రాక్టు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ పరిపాలన సామాన్యులకు భారం

విశాలాంధ్ర - చెన్నూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనంతా సామాన్యులకు భారంగా మారిందని ప్రభుత్వ చేస్తున్న అరాచకాలు అక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొండపేట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాలనను ఎండగట్టాలని ప్రభుత్వం చేస్తున్న పనులను అందరికీ తెలపాలని ఆయన పేర్కొన్నారు. ఏ వస్తువైనా సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. వైసిపి పాలనకు చరమగీతం పాడాలని పాలన ముగియడానికి రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, మన్నెం మోహన్ రెడ్డి, కొండపేట సుధాకర్ రెడ్డి, రాంప్రసాద్ తెలుగుదేశం కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని శుక్రవారం కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ లో క్విజ్ పోటీలు నిర్వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ. సురేంద్ర నాథ్ రెడ్డి చేతుల మీదుగా క్యుఆర్ కోడ్ స్కాన్ చేసి పోటీలు ప్రారంభిం చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ 1984 డిసెంబర్ 2 న భారతదేశ చరిత్రలో అతి పెద్ద పారిశ్రామిక విపత్తులలో ఒకటైన భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విలువైన జీవితాలను స్మరించుకునే రోజుగా ఈ రోజు గుర్తించబడింది అని తెలియజేశారు.అంతేగాక ప్లాస్టిక్ పెన్నులు, కవర్లు వాడకం వల్ల పర్యావరణానికి పెను ప్రమాదం వస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి చిన్నపనికీ వాహనాల వాడకం వల్ల పర్యావరణం కలుషితమవుతుం దన్నారు. కాలుష్య నివారణకు చెట్ల పెంపకం మేలన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,సూపరింటెండెంట్ వై. పవన్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-అట్లూరు : కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చీర్ల జగ్గిరెడ్డి తిరుమల నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రను చేపట్టారు. తిరుమల నుంచి సుమారు 370కి.మీ. మేర శ్రీశైలం వరకు పాదయాత్ర కొనసాగుతుందని 30 సంవత్సరాల పాటు మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను రాష్ట్రంలో పాలన సాగించాలనేది ఆకాంక్ష అని అట్లూరు మండల కేంద్రం అట్లూరు క్రాస్ రోడ్డు వద్దకు జగ్గిరెడ్డి పాదయాత్ర చేరుకోగానే మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య ఆయనకు ఘనస్వాగతం పలికి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం కుంభగిరి గ్రామానికి పాదయాత్ర చేరుకుంది. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమల్లు రాజగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు, పెద్దారెడ్డి తిరుపతి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అట్లూరు నాయకులు డీలర్ కృష్ణారెడ్డి, గోపాలయ్య, గోపాల్, పెంచలయ్య, గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పాదయాత్ర అట్లూరు గ్రామానికి చేరుకోగానే జగ్గిరెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిలకు పోతిరెడ్డి రెడ్డయ్య పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

రాజ్యాధికారంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజ్యాధికారంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందుతారని ఏపీ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు విజయశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి నేటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు ఏ మాత్రం ఆయావర్గాల అభివృద్ధి కోసం పాటుపడటం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి సాధించాలంటే ఆయా వర్గాలు చట్టసభల్లోకి వెళ్లి తమ గళాన్ని వినిపించాలని అన్నారు. రాయలసీమ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ కేవలం రాజకీయ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఓట్‌బ్యాంక్‌గా వాడుకుంటున్నారే తప్ప వారి అభివృద్ధికి పాటుపడటం లేదన్నారు. జిల్లా అధ్యక్షులు జ్యేష్ఠాది భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో తిరిగి కమిటీలు ఏర్పాటు చేసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని, ప్రొద్దుటూరు కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం !

విశాలాంధ్ర- కడప: జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం కడప విమానాశ్రయం చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ నెల 2, 3 తేదీలలో లింగాల మండలం పార్నపల్లి గ్రామంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సి.బి.ఆర్.) వద్ద పలు ప్రారంభోత్సవం కార్యక్రమాలకు, పులివెందుల లో వాహ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం.. శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం 12.00 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, వ్యక్తిగత సహాయకులు కృష్ణ మోహన రెడ్డి, ధనుంజయ రెడ్డి లు వచ్చారు.ఈ సందర్భంగా.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, డిఐజి యస్. సెంథిల్ కుమార్, నగరపాలక సంస్థ కార్పొరేషన్ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీలు డి సి గోవింద రెడ్డి, జెడ్పి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, శాసన మండలి ప్రభుత్వ విప్ మెన్నపూస గోపాల్ రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం 12.20 గంటల కు హెలికాప్టర్లో లింగాల మండలం పార్న పల్లి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సి.బి.ఆర్.) కి బయలు దేరి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోపాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి,డిఎస్పీ వెంకట శివా రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిస్థితులపై మరో మారు సీఎం సమీక్షించాలి: తులిసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ ప్రస్తుత కడప జిల్లా పరిస్థితులను మరొక్కమారు సమీక్షించి పునాదిరాయి సమాధిరాయికాక ముందే మేలుకుంటే మంచిదని కాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి హెచ్చరించారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలంటూ కన్యతీర్థం నుండి కడప వరకు జనవరి 9నుండి 13 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టబోతున్న పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, టిడిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ పాదయాత్రకు మద్దతుగా కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పూర్తి సంఘీభావం తెలియజేశాయి. తులసిరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల పారిశ్రామిక ప్రగతికి కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్లును నిర్మాణం చేపట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ కావాల్సిన భూమి, నీరు విద్యుత్, రవాణా సౌకర్యం పుష్కలంగా ఉన్నాయి అన్నారు. ముడి సరుకు సంబంధించి కడప జిల్లాలో కావాల్సిన సున్నపు రాయి, డోలమైట్ ఉన్నాయి అన్నారు. మెగ్నీటైట్ కు సంబంధించి కడప, ప్రకాశం, అనంతపురం, బళ్లారి జిల్లాలో ఉంది. కాబట్టి స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని హంగులు కడపలో ఉన్నాయి వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మించాలని ఆ రోజు చట్టంలో పెట్టడం జరిగింది. 2014లో గాని 2019లో గాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వుంటే స్టీల్ ప్లాంట్ నిర్మాణ జరిగి ఉండేది చెప్పారు. ఈ పాదయాత్రలో 9వ తేదిన సిపిఐ అగ్ర నాయకులు డి. రాజా, నారాయణ, విశ్వం, రామకృష్ణ, తదితర అగ్రనాయకు లు పాల్గొంటారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు, ప్రజలు, యవత పాల్గోన్ని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని ఈశ్వరయ్య కోరారు. ఈ పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు గాలి చంద్ర, బాష, వెంకట రాములు, మురళీ, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, శివ బద్రి, రాఘవయ్య, రామయ్య, వెంకటేశు, టిడిపి నాయకులు మహమ్మద్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం అంధకారమే: టీడీపీ

విశాలాంధ్ర - మైలవరం : ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రము అంధకారంలో ఉందని జమ్మల మడుగు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణ రెడ్డి లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని నార్జంపల్లె గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు భూపేష్ రెడ్డి, రమణ రెడ్డి లు మాట్లాడుతు రాష్ట్రానికి పట్టిన వైసిపి కర్మను వదిలించు కునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని జగన్ రెడ్డి పాలనలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. 2024 ఎన్నికలలో ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జంబాపురం రమణారెడ్డి, దన్నవాడ కొండయ్య యాదవ్, చిన్న పాపిరెడ్డి, నక్కోనిపల్లె మహేశ్వర రెడ్డి, గురు సునీల్ కుమార్ రెడ్డి,రేగడిపల్లె వెంకట నారాయణ రెడ్డి, రాయల్ కిరణ్, పొన్నతోట శ్రీనివాసులు, మల్లికార్జున, సుదర్శన్ రెడ్డి, నవనీష్ రెడ్డి, పుల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, లోకేష్ రెడ్డి, ఖాదర్, మహేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి, అంకల్, ఓబులేసు, గంగాధర్ రెడ్డి, రవి, రాజారెడ్డి, సుధాకర్, చంద్రశేఖర్ రెడ్డి, మంటి రాజు, రంగనాయకులు, మస్తాన్, దాసి, సురేంద్ర నాథ్ రెడ్డి, వడ్డీ కేశవులు, ఫిలిప్, శేఖర్, కొండయ్య, దస్తగిరి, పుల్లారెడ్డి, సామ్సంన్, మల్లికార్జునరెడ్డి, రఫీ, ఖదీర్, దాదా పీర్, ప్రభాకర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, వినోద్, మస్తాన్,నరశిమ్ములు, ఉపేంద్ర, వెంకటేష్ నాయక్, జూబ్లా నాయక్, మునిస్వామి, చిన్నవెంకటేష్ నాయక్, ఏర్రబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం అంధకారం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పూర్వవైభవం తీసుకొచ్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలదే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "పోరాటంలో చంద్రబాబుతో భాగస్వాములయ్యి చేయి చేయి కలిపి నూతనాధ్యాయానికి శ్రీకారం చుట్టాలని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మూడున్నరేళ్ల పాలనలో ఒక్క ఛాన్స్ అంటూ అరాచకపు పాలనతో రాష్ట్రాన్ని చిమ్మచీకట్లలోకి నెట్టి వికృత క్రీడకు తెరలేపారని "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో " తిరిగి తెలుగుదేశం పార్టీ తోనే మన రాష్ట్ర పురోగతి అని యావత్ రాష్ట్ర ప్రజానీకం ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. 9261292612 నంబరుకు మిస్ కాల్ ఇవ్వటంతో మీ సమస్యలను తెలుగుదేశం పార్టీ దృష్టికి తెచ్చిన వారవుతారని అన్నారు. ప్రతిపక్ష నాయకులను బూతులతో దూషించడం, సాక్షాత్తు వైసిపి మంత్రులు, పార్లమెంటు సభ్యులు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడం, ఇటువంటి ఇబ్బందులు అన్ని తొలగి రామ రాజ్యం రావాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, రాష్ట్రానికి పట్టిన జగన్ రెడ్డి దరిద్రాన్ని, ఖర్మని వదిలించాలని ఆయన కోరారు. తిరిగి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని, రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన అవసరం ప్రజల చేతుల్లోనే ఉందని, ప్రజలు ఆలోచించాలని శ్రీనివాస రెడ్డి కోరారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప లోని 12వ డివిజన్ నందు ముత్తరాసు పల్లి దళితవాడ నుండి డివిజన్ ఇంచార్జి సానుపు రెడ్డి రవిశం కర్ రెడ్డి అధ్యక్షతన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని క్లస్టర్ ఇంచార్జి తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరిబాల దాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ నియోజక వర్గం ఇన్చార్జి అమీర్ బాబు రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్ నగర అధ్యక్షుడు సానపు రెడ్డి శివకొండ రెడ్డి పాల్గొని జగన్ ప్రభుత్వ విధానాలు పరిపాలన తీరు ప్రజలకు వివరించడం ద్వారా జగన్ రెడ్డి రాక్షస పాలన దారు ణంగా ఉందని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని వారన్నారు. ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అనే వినూత్న కార్యక్రమం తెలుగుదేశం దేశం పార్టీ చేపట్టడం ప్రజలు స్వాగతిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి అవినీతి రాక్షస పరిపాలన కు చరణ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అమీర్ బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తన మిస్సుడు కాల్ ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేక విధానాల ను టీడీపీ అధినేత చంద్రబాబుకి ప్రజలు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో 1.6.10.14. 15 27వ డివిజన్ ఇంచార్జి నాటి రామాంజనేయులు కిరణ్ కుమార్ యాదవ్. మేకల వెంకటేష్ యాదవ్. ఆమూరి బాల దాసు కొండా సుబ్బయ్య, రాఘవ రాయల్, ప్రేమ కుమార్, దూదేకుల నజీర్, నగర ప్రధాన కార్యదర్శిజలతోటి కుమార్ ఎస్సీ సెల్ రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు 44వ డివిజన్ ఇంచార్జ్ ఖాజా పీర్ జనార్దన్ రెడ్డి గంగాధర్ సుధాకర్ యాదవ్ మహిళ నాయకురాలు పార్వతి టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీపీఐ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై డిశెంబర్ 9వ తేది నుంచి 13వ తేది వరకు కన్యతీర్థం నుండి కడప కలెక్ట రేట్ వరకు జరిగే సీపీఐ పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, ప్రముఖ న్యాయవాది, కథా రచయిత దాదా హయాత్‌లు గోడపత్రాలను పట్టణంలోని గాంధీరోడ్డులోని గాంధి విగ్రహం వద్ద ఆవిష్కరించారు. . ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వై.హరి, శివారెడ్డి, పట్టణసహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు రామకృష్ణ, మచ్చశ్రీను, ప్రతాప్, శ్రీనివాసులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజధానిని మూడు ముక్కలు చేసి అధికారం ఈ ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రాంతాలయ కుల చిచ్చు పెట్టడానికే మూడు ముక్కలాట ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ రాష్ట్ర పిలుపుమేరకు రాయలసీమ ద్రోహి జగన్‌మోహన్ రెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లింగారెడ్డి, ముక్తియార్‌లు మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ నిధులు, కడప స్టీల్ ప్లాంట్ సాధించ లేదని అన్నారు. చంద్రబాబు హయాంలో రాయలసీమకు రూ.10.747 కోట్లు ఖర్చు చేసి, సాగునటి ప్రాజెక్టులు ఏర్పాటుచేస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రూ.2737కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి 41మంది ప్రాణాలు తీసేశారన్నారు. రాయలసీమ అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవి సుధాకర్‌రెడ్డి, నల్లబోతుల నాగరాజు, కుతుబుద్దీన్, ఖలీల్, లాల్, బాబయ్య, ఫిట్టర్ రఫీక్, రాయల్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి అధ్యక్షతన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన క్లస్టర్లు , యూనిట్ ఇంచార్జ్ లకు , బూత్ ఏజెంట్లకు జరిగిన అవగహన కార్యక్రమం మరియు - శిక్షణ శిబిరంలో పాల్గొని కొత్త ఓట్లను ఎక్కించడం , మరణించిన ఓట్లను తీసివేయటం , ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాం గురించి అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి , వికాస్ హరి, ఐటీడీపీ నరసింహ, అరుణ్ వర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రసన్న కుమార్‌రెడ్డి, వెంకటనాగేంద్ర, నాగలక్ష్మీ, స్టాఫ్ నర్సులు సుధాకర్, అనిల్ కుమార్, పీకెఎస్‌కె కౌన్సిలర్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ జయ రామిరెడ్డి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పోరుమామిళ్లలోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ వెళ్లారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని అంటించుకోకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని వివరించారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా మాసాపేట ప్రాంతం నందు పరిశీలించారు. ఆ ప్రాంత వీధిలో పరిశీలిస్తూ ఖాళీ స్థలాల నందు చెత్త ఎక్కువగా ఉండటం వలన వాటిని తక్షణమే శుభ్రం చేయించి అదేవిధంగా ఆ ప్రాంత మురికి కాలవలనందు సిల్ట్ వెంటనే తీసి శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటి జాప్యం ఉండరా దని శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు తక్షణమే వాటిని పరిష్కరిం చవల సినదిగా సంబంధిత అధికారుల కు సూచించారు. వ్యాపారస్తులు వారి షాపుల నుండి వచ్చి వ్యర్థాలను తప్పని సరిగా బీన్స్ ద్వారా పారిశుధ్య కార్మికులకు అందజేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబం ధిత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు వారికి కేటా యించిన విధులు నందు క్రమశిక్షణతో పాటించాలని తెలిపారు.

విషజ్వరంతో యువకుడుమృతి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలం సంటిగారిపల్లె గ్రామానికి చెందిన యువకునికి విషజ్వరం రావడంతో మెరుగైన వైద్యం కోసం కడపకువెళ్లారు. అయితే అతను చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాల్లోకెళితే చెంచుగారిపల్లె గ్రామానికి చెందిన పట్టెం శ్రీనివాసులు (38) ఒంటిమిట్ట మెయిన్ బస్టాండులో ఎలక్ట్రికల్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఇతనికి మూడు రోజులుగా జ్వరం రావడంతో తమ కుటుంబీకులు మెరుగైన వైద్యం కోసం కడప ప్రైవేటు వైద్యశాలకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో తెల్లరక్తకణా లు తగ్గిపోవడం వలన శుక్రవారం తెల్లవారుజామున శ్రీనివాసులు మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. మృతునికి భార్య హైమావతి, కుమార్తె హేమ ప్రియ, కుమారుడు తేజేశ్వర్ పిల్లలు ఉన్నారు. ఇతను మృతి చెందడంతో గ్రామంలో గ్రామస్తులు, కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యా రు. ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

ఇదేం ఖర్మరా బాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇదేంఖర్మరా బాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి గంజి సుబ్బ రాయుడు అన్నారు. గురువారం విశాలాంధ్రతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట నియోజకవర్గం ఇన్‌చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో త్వరలో సిద్దవటంలో జరగబోయే ఇదేం ఖర్మరా బాబు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో మన ప్రభుత్వం అరాచకాలకు చరమగీతం పాడాలని ఇలాంటి పరిపాలనను ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఇదేం ఖర్మరా బాబు అనే కార్యక్రమాన్ని సిద్దవటం మండల పరిధిలోని ప్రతి టీడీపీ కార్యకర్త పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం కార్యకర్తలపైన అనేక అక్రమ కేసులు కాకుండా దౌర్జన్యాలు,భూ ఆక్రమణలు, పోలీసు కేసులు పెట్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇది మంచిపద్ధతి కాదని రాబోవు రోజుల్లో వైసీపీకి చరమగీతం పాడాలని తిరిగి రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి స్వర్ణాంధ్ర పరిపాలన, రాజంపేట నియోజకవర్గంలో బత్యాల చెంగల్‌రాయుడును గెలిపించి ఎమ్మెల్యేగా చంద్రబాబును బహుమతి అందజేస్తామని ఆయన ఘంటాపథంగా చెప్పారు.

మండలాన్ని సమష్టిగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని అధికారులు నాయ కులు కలిసి సమిష్టిగా మండ లాన్ని అభివృద్ధి చేయాలనిమండల ప్రజా పరిషత్ మండల అధ్యక్షు లు గండి భారతి తెలిపారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాల యంలోని సభా భవనం నందున మండల అభివృద్ధి అధికారి శేషాచలం ఆధ్వర్యంలో సర్వసభ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అధ్యక్షురాలుగా అధ్యక్షత వహిస్తూ మండల అధ్యక్షురాలు గండి భారతి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి లు హాజరయ్యారు. ఉదయం 10.30 గంటలకు సభ సజావుగా ప్రారంభమైంది మండలంలోని వైద్య విద్య పి ఆర్. గృహ నిర్మాణ ఐసిడిఎస్ ఏపీవో వెలుగు తదితర మండల అధికారులు సమావేశంలో హాజరయ్యారు అంతకు ముందే అధికా రులు ఆయా శాఖల ప్రకారం ఆ జెండాను చదివి వినిపించగా మండలంలో ఉన్న సమస్యలను అధ్యక్షురాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి మాట్లా డుతూ పిచికారి ద్రవాన్ని సంబంధించి మోటర్ ను అందజేశారని కానీ మీకు సంబంధిత ద్రవాన్ని ప్రభుత్వం అందించలేదని తెలిపారు ఈ విషయం తెలుసుకున్న స్థానిక మండల అభివృద్ధి అధికారి శేషాచలం ఈవో ఆర్డీ శారదారెడ్డిని అడిగి తెలుసుకున్నా రు. విద్య వైద్య వ్యవసాయ ప్రత్యేక అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి తహసిల్దార్ అమరేశ్వరి విద్యా వర్షుల అధికారి జాఫర్ సాదిక్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ వైద్య అధికారులు శేఖర్. జావిలి ప్రసున్న. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ నగర్ ఏడవ వార్షికోత్సవ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలో భగత్ సింగ్ నగర్ లో ఏడవ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని, కాలనీలోని అరుణ పతాకాన్ని ఎగురవేసి, కేక్ కట్ చేసి ఏడు సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రను ప్రజలకు వివరించారు. ఈ వార్షికోత్సవ సభకు సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు అధ్యక్షత వహించగా ఏడు సంవత్సరాల పేదలు గూడు నీడ లేక తమకు తాముగా భూ పోరాటం నిర్వహించి నివాస ఏర్పాటు చేసుకోగా వారికి సిపిఐ అండగా నిలిచి వారి యొక్క పోరాటాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇప్పటికైనా భగత్ సింగ్ నగర్ దినదిన అభివృద్ధిలో భాగంగా వారి యొక్క సొంత ఖర్చులతో నీళ్లు రోడ్లు ఏర్పాటు చేసుకుని నివాసం ఉండటం గమనార్హం బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగమైన భగత్ సింగ్ నగర్ వాసులకు ఇంటి పట్టాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, చంద్రమోహన్ రాజు, పడిగే వెంకటరమణ, నల్లి పోగు నాగేశం, జి.ఎల్ నరసింహ, ఇమ్మాని యేల్, పెంచలయ్య, సంజీవ్, పివి రమణ, విజయమ్మ కే బాబు, నాగేష్, నాగ సుబ్బయ్య, ఆర్ శ్రీనివాసులు చెన్నయ్య, సుబ్బారెడ్డి నవనీతమ్మ కన్నమ్మ, పాండు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల/లింగాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక్కరోజు పులివెందుల పర్యటన విజయవంతమైంది. లింగాల మండలం పార్నపల్లె చిత్రావతి వద్ద పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.5.6కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రత్యేక విమానంలో కడపకు చేరుకున్న ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా లింగాల మండలం పార్నపల్లె పరిధిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు చేరుకుని అక్కడ పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ.4.1 కోట్ల పాడా నిధులతో అధునాతనంగా నిర్మించిన వైఎస్ఆర్ లేక్ వ్యూ రెస్టారెంట్, పార్కుతో పాటు రూ.1.5 కోట్ల పాడా నిధులతో ఏర్పాటు చేసిన 4 సీట్ల స్పీడ్ బోట్, 18 సీట్ల ఫ్లోటింగ్ జెట్టీ పర్యాటక బోటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అంతేకాకుండా లేక్ వ్యూ పార్కులో ఏర్పాటు చేసిన దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూడా ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్ వ్యూ రెస్టారెంట్ లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి అక్కడే కొద్దిసేపు సేపు లేక్ వ్యూ పాయింట్ లోనుండి రిజర్వాయర్‌లో జలకలను, చుట్టూ ఆహ్లాదకరమైన పచ్చటి కొండల అందాలను తిలకిస్తూ అక్కడి పిల్లగాలులను ఆస్వాదిస్తూ కొద్దీసేపు సేద తీరారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాంటున్ బోటులో కూర్చుని రిజర్వాయర్ జలాల్లో ముఖ్యమంత్రి కొద్దిసేపు షికారు చేశారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశమయ్యారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వారికి ధన్యవాదాలు

అభివృద్ధిపై లింగాల మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం జగన్ సమీక్షా సమావేశం

విశాలాంధ్ర- కడప: పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో.. అలుపెరగకుండా శ్రమిస్తున్న లింగాల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. శుక్రవారం పార్ణపల్లె చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద.. వైఎస్ఆర్ లేక్ వ్యూ రెస్టారెంట్ వద్ద.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. లింగాల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా.. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేచోట కలిసిన ఆనందంతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. "నాన్న చనిపోయాక.. మీరంతా అందించిన సహకరం, మనోధైర్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి ఉన్నాను.. అంటూ.. పులివెందుల సొంత నియోజకవర్గంలోని లింగాల మండల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సవినయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు వివరించగా లింగాల మండలం, పులివెందుల నియోజక వర్గం లో జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతిపై.. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అనంతరం పలువురు నాయకులు.. పలు అభివృద్ధి అంశాలపై ముఖ్య మంత్రికి సలహాలు ఇవ్వగా, పలువురు నాయకులు పలు అంశాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాలను అందివ్వడంతో పాటు, నేరుగా ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.... అందుకు అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం ఎంతో అవసరం అన్నారు. గ్రామ లోగిళ్ళలోనే.. గ్రామ సచివాలయాల ద్వారా.. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందివ్వడం జరుగుతోందన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే.. ఎక్కడా వివక్షకు తవివ్వకూడదని సూచించారు. పరిపాలన పారదర్శకంగా సాగినపుడే.. ప్రజా వ్యవస్థ పటిష్ఠంగా సాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా.. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి ఎలాంటి తావులేకుండా.. కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా అలుపెరుగకుండా శ్రమిస్తున్న వైసిపి నాయకులకు, అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపి అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ సాయికాంత్ వర్మ, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం: లింగాల మండలంలోని పార్నపల్లి వద్ద సీబీఆర్ రిజర్వాయర్ వద్ద బోటింగ్ జెట్టీని సీఎం జగన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, టూరిజం ఎండీ కన్నబాబు, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-దువ్వూరు : వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద గురు వారం నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన నూర్బాషా (33) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : అండర్ 14-17 రాష్ట్రస్థాయి హాకీ, ఫుట్బాల్ పోటీలకు పాయసంపల్లె కందులు మంగమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. తమ పాఠశాలకు చెందిన ఏడు మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జాహ్నవి, నరసింహారెడ్డి, గురునాగేశ్వరి అండర్ 14కు ఎంపిక కాగా అండర్ 17కు పవిత్ర, సాయిరాజేష్, మయూ రెడ్డి, భార్గవి ఎంపికై నట్లు ఆయన తెలిపారు.

క్రీడలతో మానసిక ధృడత్వం

విశాలాంధ్ర-ఖాజీపేట : క్రీడలతో విద్యార్థులకు మానసిక దృఢత్వం లభిస్తుందని జిల్లా డిప్యూటీ విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఖాజీపేట మండలంలోని బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్ లో జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలు జరిగాయి. ఈ సం దర్భంగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. పోటీలో విద్యార్థుల ఎంపిక పీఈటీలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తరువాత జిల్లాలో ఎలాంటీ క్రీడా పోటీలు జరగలేద న్నారు. అందుకే ఇప్పుడు పూర్తిస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. చక్కగా రాణించిన వారి ఉజ్వల భవిత ఉంటుందని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడాల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శ్వేతతో పాటు పీఈటీలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

విశాలాంధ్ర-దువ్వూరు : ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రాం అధికారి నాగశశిభూషణ్ రెడ్డి తెలిపారు. గురువారం నీలాపురం ఉపకేంద్రం, దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, సిబ్బంది పని తీరును పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించి, అందులోని లోపాలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సలహాలు, సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-రాజుపాళెం : మండలంలోని వెల్లాల గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల విద్యార్థినులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సి పాల్ కృష్ణవేణమ్మ, పీడీ కాటమ్మ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ వారిలో కావ్య, ప్రియాంక, మధురిమ, ప్రసన్న, శృతి ఎంపిక య్యాయన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో పీఈటీ సుభద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

అర్చక శిక్షణ తరగతులకు హాజరుకండి

విశాలాంధ్ర-సింహాద్రిపురం : ప్రొద్దుటూరు శివాలయంలో 4వ తేదీ ఆదివారం జరిగే అర్చక శిక్షణ తరగతులకు జిల్లాలోని అర్చకులందరూ హాజరు కావాలని జిల్లా అర్చక సంఘ అధ్యక్షుడు బద్రిశర్మ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిక్షణకు అర్చకులు హాజరై సర్టిఫి కెట్లు పొందాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు అర్చకు లందరూ తప్పక హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం సమీపంలో ఉన్న ప్రభు త్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గురువారం విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవర ణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే చెత్తా చెదారం లేకుండా ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

పోలీసు ఉద్యోగాలపై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాజాగా విడుదలైన పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్‌పై విద్యార్థులలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు విధానం, పరీక్షలలో ఎదురయ్యే ప్రశ్నలు, వాటి సమాధానాలతో పాటు రన్నింగ్, వెయిట్, హైట్‌కు సంబంధించిన అంశాలపై శిక్షకులు పవన్ వివరించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డా.రవి కుమార్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉద్యోగాల ఎంపికలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ ఎస్ సర్టిఫికెట్లు ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరెడ్డితో పాటు డా.మల్లికార్జునరావు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. మండలంలోని ముత్తుకూరులో శుక్రవారం ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా. డెంగ్యూ వ్యాదుల అవగాహనా కోసం ర్యాలీ నిర్వహించారు. సిద్దయ్య మాట్లడుతూ సీజనల్ వ్యాధులు మొదలు అయినవి కాబట్టి దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, జ్వరాలు వచ్చినట్లు అయితే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని కాబట్టి దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలి అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి యం.ఎల్.హెచ్.పి. హాజిర, ఆశా కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

మైదుకూరు అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరును మరింత అభివృద్ధి చేసేందుకే పశువుల సంతను పట్టణం నుంచి మారుస్తున్నా మని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్వార్థంతోనే సంతను పట్టణానికి దూరంగా మారు స్తున్నట్టు తనపై మాజీ ఎమ్మెల్యే డీఎల్ రవీంద్రారెడ్డి చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే ఖండించారు. గురు వారం మైదుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం పశువుల సంతను నిర్వహిస్తున్న ప్రాం తంలో తనకు సెంటు భూమి లేదన్నారు. ఉన్నట్టు ఎవరైనా నిరూపిస్తే ఆ భూమిని వారికే రాయిస్తాన న్నారు. ప్రస్తుతం ఉన్న సంత సరిపోకపోవడంతో ఎల్లం పల్లె సమీపంలోని గగ్గితిప్ప వద్ద 5 ఎకరాల్లో 1.5 కోట్లతో నూతన పశువుల సంతకు ప్రహరీ, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరిం చారు. హైవేపై పశువుల వాహనాలు నిలిపే అవకాశమే లేదన్నారు. హైవే అధికారులకు సంబంధమే లేకుంటే కొందరు వారికి ఫిర్యాదు చేయడమేమిటో తెలియడం లేదని పేర్కొన్నారు. సంతకు సమీపంలోని మూడు వేల ఇళ్లతో జగనన్న కాలనీ రూపుదిద్దుకుంటోందన్నారు.

అర్హులకు అందని సంక్షేమ పథకాలు :పుత్తా

విశాలాంధ్ర-వల్లూరు : అర్హులైనటువంటి ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గోటూరు గ్రామంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేం కర్మ రా బాబు అనే కార్యక్రమం పై గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడుతూ మట్టి మాఫియా చెల్లరేగిపోతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరల మోత చార్జీల వాత రైతుకు ఎరువుల మోత గిట్టుబాటు ధర రాక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి , చల్ల వెంకటసుబ్బారెడ్డి , వై రామచంద్ర రెడ్డి , ఓబులేసు , టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి అండగా ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కొండాపురం: కార్మిక వర్గానికి అండగా ఏఐటీయూసీ అండగా ఉంటూ పోరాటం చేస్తుంటామని ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు తారాదేవి పేర్కొ న్నారు. ఏఐటీయూసీ జాతీ య మహాసభలు కేరళ రాష్ట్రంలో డిశెంబర్ 16వ తేది నుండి 20వ తేది వరకు జరిగే మహాసభల్లో అన్ని కార్మిక సంఘాల నుండి పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని దేశ సంపద కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఏఐటీయూ సీ చారిత్రక పోరాటం చేయాలని బీజేపీ హటావో దేశ్‌కో బచావో నినాదం మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సహాయ కార్యదర్శులు శ్రీకాంత్, విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షు రాలు రాధ, జయమ్మ, వరలక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ఏమైనా నిషేధిత ప్రాంతమా..?

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రభుత్వ వైఫల్యం, జగన్ రెడ్డి అక్రమాలు బయటపడతాయనే చంద్రబాబు నాయుడుని అడ్డుకున్నారని ఐటీడీపీ ఛాంపియన్ యమల మణికంఠ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ఏమైనా నిషేధిత ప్రాంతమా చంద్రబాబు నాయుడుని ఎందుకు అడ్డుకున్నారు పోలవరం జాతీయ ప్రాజెక్టు దేశంలో ఎవరైనా సందర్శించే హక్కు ఉంది. ప్రభుత్వ వైఫల్యం, జగన్ రెడ్డి అక్రమాలు బయటపడతాయనే చంద్రబాబు నాయుడుని అడ్డుకున్నారు రివర్స్ టెండరింగ్ పేరుతో కమీషన్లు దండుకోవడం తప్ప పోలవరంలో మీరు సాధించిన పురోగతి ఏంటి టీడీపీ హయాంలో ఉచితంగా బస్సులు ఏర్పాటు చేసి ప్రాజెక్టు పురోగతిని ప్రజలకు చూపించాము. కానీ మీరు ప్రతిపక్షనేతనే అడ్డుకోవడం మీ అసమర్థ పాలనకు పరాకాష్ట అన్నారు. ఎన్ని కుతంత్రాలు కుట్రలు చేసిన వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

గృహ లబ్దిదారులను సభ్యులుగా చేర్చండి : కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జగనన్న లే అవుట్‌కు సంబందించిన గృహ లబ్దిదారులను స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా చేర్చడం ద్వారా బ్యాంకుల్లో రుణ సౌకర్యం కల్పించాలని కమీషనర్ పగడాల జగన్నాధ్ సూచించారు. గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరు క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. శుక్రవారం ఆయన సచివాలయాల వెల్ఫేర్ సెక్రటరీలు, మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందించే రూ.లక్ష 80వేలతో పాటు బ్యాంకుల ద్వారా మరో రూ.35వేలు రుణం అందేలా కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు,సీఓ వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జైభీమ్ మాల మహాసేన నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాలల ఐక్యత మరియు అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు అయిన జై భీమ్ మాల.మహాసేన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మరలా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులు గా పల్లెకొండు సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు. బండి రమణ, ప్రధాన కార్యదర్శి చైతల్య, కార్యదర్శి బియ్యాల లారెన్స్, సహాయ కార్యదర్శి రాజమని, సరస్వతమ్మ, కోశాధికారి శ్యాంసున్, గౌరవ అధ్యక్షులు దివాకర్, రమణ గౌరవ సలహాదారు.. జాన్ విలియమ్స్, కొమ్మలపాటి సుబ్బారాయు డు. కార్యనిర్వాహక సభ్యులు లోకేష్, ఇరగయ్య, చంద్ర, అయ్యవరయ్య, వసంత్, జయపాల్, బల్లి చిన్న ఓబయ్య,లను ఎన్నుకున్నారు ఈ కార్యవర్గం మూడు సంవత్స రాలు కొనసాగుతుందని మాల లను అందరిని కలుపు కుని మాల ల రాజకీయ ఆర్ధిక సామాజిక అభివృద్ధి మరియు ఐక్యతే ముఖ్యంగా మాల.మహాసేన పని చేస్తుం దని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారిని అవగాహన కల్పించి అబివృద్ధి.చేయడమే మాల మహాసేన లక్ష్యం అని తెలిపారు.

5న వాహనాల వేలం పాట

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం ఎస్ఈబి స్టేషన్ లో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 5వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం పాటను నిర్వహించనున్నట్లు సిద్దవటం ఎస్ఈబి ఇన్‌స్పెక్టర్ ఉరుకుందమ్మ తెలిపారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ సిద్దవటం ఎస్ఈబి స్టేషను ఆవరణంలో వేలంపాటను నిర్వహించనున్నామన్నారు. వేలం పాటలో పాల్గొని వాహనాలను తీసుకోదలచిన ఆసక్తి గలవారు తమ అడ్రస్ ఆధారిత ఆధార్ కార్డుతో హాజరై వేలంపాటలో పాల్గొనాలని తెలియజేశారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంపీ అవినాష్

విశాలాంధ్ర-చక్రాయపేట : ప్రజల అవసరాలను తెలుసుకుని నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకుడు సీఎం వైఎస్ జగనన్న అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురు వారం చక్రాయపేట మండలం సురభి గ్రామ పంచాయతీ పరిధిలోని నాగలగుట్టపల్లె, మల్లికవాండ్లపల్లె గ్రామాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఓఎస్డీ అని ల్కుమార్‌రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. ఆయన దృష్టికి వస్తున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా నాగలగుట్ట పల్లె వాసులు సురభి కళాక్షేత్రం నాగ లగుట్టపల్లెలోనే నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వీధులలో ఉన్న విద్యుత్ లైన్లు కొన్ని చోట్ల ఇళ్లపైనే ఉన్నాయని.. వాటిని మార్చేలా చర్యలు తీసుకోవా లని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులను పిలిచి సత్వరమే విద్యుత్ లైన్ మార్చేలా చూడాలని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన ప్రణయ్‌నాథ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: గత రెండు రోజులుగా మైదుకూరు నియోజిక వర్గంలో జరిగిన అన్ని జిల్లాల జూనియర్ కళాశాల విద్యార్థుల అండర్ 19వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. వాటిలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థి సోమిరెడ్డిపల్లె ప్రణయ్‌నాథ్ ఎంపిక అయ్యారు. గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాం డెంట్ ఎస్‌కె వల్లి, మేనేజింగ్ డైరెక్టర్ మాధవరెడ్డి, మునిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్, అడ్మినిస్ట్రేటర్ వీరనారాయణ, అధ్యాపకులు, ఎంపికైన విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

జగ్గిరెడ్డి పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-సిద్ధవటం : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన మరో 30 సంవత్సరాల పాటుగా కొనసాగాలని కోరుకుంటూ, తిరుమల నుండి శ్రీశైలం వరకు 500 మందితో పాదయాత్ర చేస్తున్న కోనసీమ జిల్లా కొత్తపేట శాసనసభ్యులు చర్ల జగ్గిరెడ్డికి బాకరాపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి ఆహ్వానం పలికి సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటుగా అట్లూరు గ్రామం వరకు పాదయాత్ర చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి భాష, చల్లా ప్రభాకర్, గంగాధర్, రవి, నాగం నరసింహారెడ్డి, తుర్రా ప్రతాప్ నాయుడు, రావుల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ట్రాక్టర్, ద్విచక్రవాహనం ఢీ -వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలోని నరసింగుపల్లె గ్రామ సమీపంలోని మైదుకూరు పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. వద్దమాను గ్రామానికి చెందిన పెద్ద పీరయ్య(22) అనే యువకుడు పోరుమామిళ్ల నుండి బేల్దారి పని ముగించుకుని తన గ్రామానికి వెళ్తుండగా నరసింగపల్లి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న రాళ్లలోడు ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తల పగిలి స్పృహ తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానికులు సహాయంతో అంబులెన్సు ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

సిబ్బంది పనితీరు..ప్చ్..!

ప్రజలంటే అలుసా- సందర్శకులకు నిర్లక్ష్య ధోరణి- తామే ఉన్నతాధికారులమన్న భావన ప్రక్షాళనకు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బంది వ్యవహారశైలి పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఒకరిద్దరు కంప్యూటర్ల ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారితో పాటు ఎన్నికల విధులు చూసుకునే సిబ్బంది తాము ఉన్నతాధికారుల వలె భావిస్తూ కార్యాలయానికి పనులపై వచ్చే ప్రజల పట్ల చిన్నచూపు చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సందర్శకులతో వీరి వ్యవహార శైలి కటువుగా ఉంటోందని పలువురు అంటున్నారు. ఉన్నతాధికారులు కార్యాలయానికి వచ్చే సందర్శకులతో సఖ్యతతో మెలగాలని స్నేహభావంతో వ్యవహరిస్తూ నెమ్మదిగా సమాధానం చెప్పడమే కాకుండా వారి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని పదేపదే చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలోని ఉన్నతాధికారులే సమయపాలన పాటిస్తున్నప్పటికీ కొంత మంది కింది స్థాయి సిబ్బంది ముఖ్యంగా ఎన్నికల వ్యవహారాలు చూసుకునే సిబ్బంది రావటమే ఏ మధ్యాహ్నానికో రావడమే కాకుండా వచ్చినప్పటి నుంచి చిటపటలాడుతూ సందర్శకులను ఛీత్కార భావంతో చూడడం జరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఇక్కడికి వచ్చే ఓటర్ల సమస్యల పట్ల ఏహ్య భావనతో చూస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. అలాగే ముఖ్యంగా సాధారణ ఓటర్లకు సంబంధించి తమ ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు, ఇతరత్రా అంశాలపై సదరు సిబ్బంది వద్దకు వెళితే వారి పట్ల అసహనం వ్యక్తం చేయడంతో పాటు పెడసరి మాటలు మాట్లాడడం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ప్రజాసేవకులన్న యదార్థాన్ని విస్మరించిన కొంత మంది ఇలా వ్యవహరించడం ఏ మేరకు సబబో ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఇప్పటికైనా మండల రెవెన్యూ ఉన్నతాధికారులు తమ కార్యాలయంలో జరిగే ఇలాంటి తంతులపై దృష్టి సారించి ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాలని ఈప్రాంత వాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో మొత్తం కార్యాలయానికే మచ్చ మిగిలుతుందని చెప్పక తప్పదు. మరి ఆ దిశగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

ముస్లింల అభివృద్ధికి సీఎం పెద్ద పీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేశారని కొని యాడారు.శుక్రవారం కోడూరు మేజర్ గ్రామ పంచాయతీ టౌన్ లోని కొత్త కోడూరు వద్ద మసీదు నిర్మాణం కోసం ఎమ్మెల్యే స్థలాన్ని కెటాయించి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిం దన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని మసీదు నిర్మాణం కోసం స్థలం కెటాయించడం పట్ల ముస్లిం మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైయస్ అన్వర్ భాష, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పంచాయితీ సెక్రటరీ కె. రామసుబ్బారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్,పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ బాబు, వైసిపి మైనార్టీ నాయకులు ముజీబ్, మస్తాన్, అబ్దుల్ సలాం, ఇర్ఫాన్ నవాబ్, ఎంపిటిసిలు ఆంజనేయులు, రౌఫ్, వైఎస్ కరీముల్లా, ఫారూఖ్, చాన్ భాష, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆలోచనలను వెలికితీయడానికే ఇన్నోవేషన్ సెల్:ప్రిన్స్‌పాల్

విశాలాంధ్ర - కురబలకోట : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శుక్రవారం మిట్స్ ఇంటర్నల్ హ్యాక్ థాన్ ను నిర్వహించారు.కళాశాలలోని ఇన్నోవేషన్ సెల్ వారు విద్యార్థులలో నూతన ఆలోచనలను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా పేర్కొన్నారు.ఆధునిక వ్యాపార ప్రపంచంలో మన జీవితాలను మార్చే వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడానికి నిరంతరం విద్యార్థులు మరియు అధ్యాపకులు నూతన ఆలోచనలు చేయాలన్నారు.అయినప్పటికీ ప్రతి ఒక్కరూ తమ ఆలోచనను మార్గదర్శకంగా భావిస్తారు,ఇది నిజమైన ఆవిష్కరణను సాధించడం మరింత కష్టతరం చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ఆలోచనను మెరుగుపరచడం,మార్కెట్‌కు కొత్త ఆలోచనా విధానాన్ని పరిచయం చేసే ప్రత్యేకమైన ఆలోచనతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకవచ్చునన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని మిట్స్ ఇన్నోవేషన్ సెల్ వారు ఇంట్రా-ఇన్స్టిట్యూషనల్ ఐడియా పోటీలను నిర్వహించి నూతన ఆలోచనలతో ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ సెల్ కో-ఆర్డినేటర్ జగదీశన్,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ రంజిత్ కృష్ణ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాల్మీకిపురంలోని జీవీఎస్సీఎస్ క్రికెట్ మైదానంలో ఎస్. జి. ఎఫ్ అండర్ -19 ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ చెట్టును ఎంపిక చేశారు. జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జయరామయ్య , కోచ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎంపిక కార్యక్రమానికి 60 మంది హాజరు కాగా, 16 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. ఎంపికైన జట్టు కృష్ణాజిల్లాలో జరిగే స్టేట్ మీట్ లో పాల్గొంటుందన్నారు. స్థానిక జీవీఎస్సీ మైదానంలో ఐదు రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అండర్ 19 జట్టుకు క్రీడాకారులు అనురాగ్ కుందన్, చరణ్జిత్, భరత్ రెడ్డి, సుహేల్ అహ్మద్, గణేష్, రోషన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, సిరాజ్ భాష, అభిషేక్, మణిదీప్, రెడ్డి జ్యోతి కిరణ్, సుబ్రహ్మణ్యం, మునిరాజ, గణేష్, తన్వీర్, బాలాజీలు ఎంపికైనట్టు వివరించారు, అలాగే స్టాండ్ బై క్రీడాకారులుగా ధీరజ్, తిలక్ సాయి, సాదిక్ , జాక్సన్ జాకబ్ లు ఎంపికైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెలెక్టర్లు ఏ. భరత్, నాగరాజు, హసన్ షావలి, శ్రీధర్ కుమార్, సీకాం కాలేజ్ ఇన్చార్జ్ మునిరాజు, పిడి మురళి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -మదనపల్లి: డిసెంబర్ 7-9 తేదీల్లో ఒంగోలులో జరుగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా, ప్రధాన కార్యదర్శులు వద్రి సురేష్ కుమార్ కోరారు.ఆ మేరకు రాష్ట్ర మహసభల గోడపత్రికలు శుక్రవారం మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ ,ఉపాధ్యక్షులు, వరప్రసాద్ ,ఇంద్రాణి, మదనపల్లి ఏఐటీయూసీ కార్యదర్శి దేవా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు ,మధు ,ఓబులేసు, నాగరాజు, నరసింహులు, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబీకులకు మాజీ సీఎం కిరణ్ పరామర్శ

విశాలాంధ్ర - వాల్మీకిపురం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం వాల్మీకిపురంలో పర్యటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు శివరాం ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ఓదార్చారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి శివరాం చేసిన సేవలను కొనియాడారు. హౌస్ బిల్డింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు పి. సురేంద్రారెడ్డి , తన అనుచరుడు సత్యనారాయణలు మృతి చెందిన నేపథ్యంలో వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోసూరి చంద్రమౌళి సతీమణి కొంతకాలం క్రితం మృతి చెందడంతో వారి ఇంటికి కూడా వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేంద్రచారి, నాయకులు పీవీ రమణ, కేకే నాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తున్న సీఎం జగన్: ఎమ్మెల్యే నవాజ్ బాషా

విశాలాంధ్ర - రామసముద్రం : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ నవాజ్ బాషా పంపిణీ చేశారు.మండల కేంద్రమైన రామసముద్రం బజార్ వీధికి చెందిన అశోక్ గుప్తకు రెండు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ముఖ్యంగా విద్య,వైద్యానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దాదాపు 3000 జబ్బులకు ఉచితంగా వైద్యం అందజేస్తున్నామన్నారు.ఏపీలో సంక్షేమ పథకాల ఒరవడి కొనసాగుతోందని,ఇతర రాష్ట్రాలు కూడా ఈ పథకాలను అనుసరిస్తున్నాయని గుర్తుచేశారు.

శ్రీ చైతన్యలో వేడుకగా ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా ఫుడ్ ఫెస్టివల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క రాష్ట్రంలో ఫుడ్ కల్చర్ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తీసుకువచ్చిన వివిధ రకాల వంటలను ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, ప్రైమరీ ఇంచార్జ్ కస్తూరి, శ్రీదేవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న భూహక్కు పంపిణీకి చర్యలు చేపట్టాలి: జెసి

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగనన్న భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ ఆర్డీవోలు, తహసిల్దార్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ, ఓటరు జాబితాకు సంబంధించిన పలు అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రీసర్వే పూర్తయిన 36 గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు వచ్చాయని, భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు ఆర్డీవోలు, తహసిల్దార్లు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సంప్రదించి త్వరితగతిన భూహక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా నియోజకవర్గాలలో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో రీ సర్వే మొదలైనప్పటి నుంచి ఫైనల్ ఆర్ఓఆర్ వరకు అన్ని రికార్డులను బైండింగ్ చేయించి ఆర్డీవో కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాలలో ఒక కాపీ తప్పక ఉండేటట్లు చూడాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన రికార్డులన్నీ పక్కాగా పకడ్బందీగా మెయింటినెన్స్ చేయాలన్నారు. నూతన ఓటరు జాబితా ప్రకారం ఓటర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయుటకు ఎవరైతే ఓటర్ కార్డు ఇస్తున్నారో వారి దగ్గర ప్రమాణీకరణ కోసం 6-బి ఫారం పొంది జాగ్రత్తగా పరిశీలించి ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ చేయాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డులకు ఆధార్ అనుసంధాన కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులపై విఆర్‌యేలు, తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో విచారణలు జరిపి క్లియర్ చేయాలన్నారు. ఈ దరఖాస్తులన్నీ నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మ్యూటేషన్స్ బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగపు తహసిల్దార్ శ్రావణి, డిప్యూటీ తహసిల్దార్ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ ప్రాధాన్యత:ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర - వాల్మీకిపురం : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం వాల్మీకిపురంలో లబ్దిదారులకు సీఎం సహాయక నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయక నిధి వరం లాంటిదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాలమైన మనసుతో సహాయక నిధిని అందజేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. కలకడ మండలానికి చెందిన ఇద్దరికి, వాల్మీకిపురం మండలానికి చెందిన ఒక్కొక్కరికి మొత్తం రూ.4.05లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి, వైసిపి నాయకుడు చింతల వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా జగన్ పాలన:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : ఆదర్శంగా, పారదర్శకంగా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలం సుద్దమల్ల గ్రామంలోని మంగళపల్లె, హరిజన వాడ, చింతల వాండ్ల పల్లె, బయారెడ్డిగారి పల్లె,తూపల్లె, ఎగువ హరిజన వాడ, దేవలంపల్లె గ్రామాలలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీకాంత్ రెడ్డిగడపగడపకుకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాలుతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. స్వగ్రామమైన సుద్దమల్లలో గడప గడపన శ్రీకాంత్ రెడ్డికి జనం నీరాజనాలు పలికారు. అనుక్షణం ప్రజలకోసం సీఎం జగన్ కృషి చేస్తూ,ఎన్నో సంక్షేమ పథకాలును అమలుచేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారంటూ సుద్దమల్ల గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనార్ధన రెడ్డి, జెడ్పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, సర్పంచుల సంఘ మండల అధ్యక్షుడు నాగభూషన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు,వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, బాబు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,మహేశ్వర రెడ్డి, యోగాంజులు రెడ్డి, ఆంజనేయులు రెడ్డి,గడికోట చెన్నారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చింతల జనార్దన్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగబసిరెడ్డి, రాజారెడ్డి,శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, స్టోన్ క్రషర్ గడికోట చంద్రశేఖర్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, హస్తకళల డైరెక్టర్ హుసేనయ్య, సర్పంచ్ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డిలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు చిట్వేల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చిట్వేలి : రాష్ట్ర స్థాయు టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ విద్యార్థి ఎంపిక అయ్యారు.పాఠశాల విద్యాశాఖ- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉత్తర్వుల మేరకు అండర్ - 19 విభాగంలో స్పోర్ట్స్ మరియు గేమ్స్ నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ బ్రిలియంట్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్,కోడూరు నందు డిసెంబర్ 1న నిర్వహించారు. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.రేగుంటవారి పల్లి గ్రామానికి చెందిన రేనాటి బాబు సమీకృత బాలుర వసతి గృహం - చిట్వేల్ నందు ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ నందు చదువు కుంటున్నారు.నారాయణ రాజు,రంగమ్మ విద్యార్థి తల్లిదండ్రులు. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.తమ కొడుకు రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన బాబును ప్రధానోపాధ్యాయులు కృష్ణ మూర్తి మెమెంటో, మెడల్‌తో అభినందించారు. పాఠశాల పీడీ డేవిడ్ దేవ ప్రసాద్,దుర్గరాజు, రాజశేఖర్, యుగంధర్, చంద్రయ్య, పీఈటీ జగన్, చిన్న బాబు,కిరణ్ కుమార్ రాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, రేనాటి బాబును అభినందించడం జరిగింది.రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ఎక్కడ జరిగేది త్వరలోనే ప్రకటించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడకు ఎగువగొట్టివీడు విద్యార్థిని



విశాలాంధ్ర-గాలివీడు : రాష్ట్రస్థాయి క్రీడలకు కోకో విభాగంలో తమ పాఠశాల నుండి కీర్తన ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్జీఎఫ్ఐ జిల్లా సెలక్షన్స్ కోకో విభాగంలో గురువారం చెన్నూరులోని భీరం శ్రీదరెడ్డి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రౌండ్ లో జరిగిన పోటీల్లో ఎగువగొట్టివీడు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె. కీర్తన ఖో ఖో లో మెళుకువలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయి జట్టుకు ఎంపికవ్వాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

సంఘాలకు బయోమెట్రిక్ తప్పనిసరి

విశాలాంధ్ర -వీరబల్లి : వైయస్సార్ ఆసరా పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులందరు బయో మెట్రిక్ తప్పక పూర్తి చేసుకోవాలని ఎపియం ఖాదర్ వలి తెలిపారు. ప్రభుత్వం వైయస్సార్ ఆసరా మూడో విడత నిధులు జనవరి నెలలో విడుదల చేస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని 451 సంఘాలలో 4434 మంది సభ్యులకు 5.08 కోట్ల రూపాయలు అర్హత ఉందని,ఈనెల 15వ తేదీలోపల అందరూ బయో మెట్రిక్ పూర్తి చేసుకోవాలని కోరారు.

ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మాతృ వినియోగం

విశాలాంధ్ర -రాజంపేట:కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తల్లి ఆకేపాటి అనసూయమ్మ హైదరాబాదులో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆమె అంత్యక్రియలు శనివారం ఆకేపాడు ఎస్టేట్ వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతాయన్నారు. అనసూయమ్మ మృతిచెందిన వార్త తెలియగానే ఆకేపాడు గ్రామ పంచాయతీలో విషాద ఛాయలు నెలకున్నాయి.

వైసిపి తోనే అభివృద్ధి సాధ్యం:కొరముట్ల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం ఓబుల వారిపల్లి మండలం చెన్నరాజు పోడు గ్రామ సచివాలయం పరిధిలోని గాడివాండ్లపల్లి, వడ్డిపల్లి గ్రామాలు, కాలనీలలో సర్పంచ్ ఇబ్రహీం, ఎంపిటిసి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాటా్లడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న నవరత్నాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీల పరిష్కారానికి సంబంధిత విభాగాధిప తులను ఆదేశించారు. అందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, తాహశీల్దారు పీరుమున్ని, ఎండిఓ విజయరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ వైవి సుబ్రహ్మణ్యం, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ, ఎంపిపి చీర్ల నాగమ్మ, వైస్ ఎంపిపి మౌల,ఎపిఎం అర్ముగం, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రబీలో చిరుధాన్యాల పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ తెలిపారు .శుక్రవారం నారాయణరెడ్డిపల్లి, మోటకట్ల ఆర్ బి కే కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ప్రతినెల మొదటి శుక్రవారం ఆర్.బి.కెలలో జరిగే గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో రైతులు వేదిశనగ పంట సాగు చేసుకునేందుకు సరిపడా విత్తన కాయలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్.బి కె కేంద్రాలలో ఎరువుల అందుబాటుపై ఆరా తీశారు. రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగుపై రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్ కుమార్ రెడ్డి, అంకిత పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:దివ్యంగుల సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టి సారించి ఆదుకోవాలని దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గన్నామంతి బాలాజి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబరు 3 న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముందుగా దివ్యాంగులందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దివ్యాంగులుకు ప్రభుత్వం రూ 5000 పెన్షన్ ఇవ్వాలని, చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, చదువు లేని వారికి బ్యాంక్ నుండి సబ్సిడీ లోన్స్ ఇచ్చి వారి జీవనానికి చేయూత ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి దివ్యాంగులకు త్రీ వీలర్ స్కూటర్ ఇవ్వాలని,ఒంటరి దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్న జగన్ అన్న కాలనీలలో ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గగ్గుటూరి మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : ఉద్యాన శాఖ అధికారి విద్యాశాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి పూత పింద్య సమయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ అధికారిని టీ నాగమణి శిక్షణ నిర్వహించారు. నల్లగుట్టపల్లి, చిట్లూరు, సరస్వతి పల్లి, హసనాపురం గ్రామ రైతులకు మామిడిలో పూత, పిందె సమయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిమన్నారు. మామిడిలో పూత రావడానికి మరియు పూత నుంచి పిందే దశలలో ఆశించే తేనెమంచు పురుగు, బూడిదె తెగులు, పక్షికన్ను తెగులు, మసీతెగులు, తామరపురుగు నిర్వహణపై రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. పూత నుండి కాయకోత వరకు తీసుకోవాల్సిన పోషకాలు. నీటి యాజమాన్యం పై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ్యాధికారిని, నాగమణి ఆర్‌బికే సిబ్బంది, గ్రామ సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

ఇదేంఖర్మ"రాష్టానికి కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: ఇదేంఖర్మ"రాష్ట్రానికి అంటు కెవి. పల్లి మండలంలో టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాటలాడుతు వైకాపా ప్రభుత్వంలో దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా,రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో కూరుకు పోయిందని ప్రభుత్వంపై విరు చుకుపడ్డారు.నిత్యావసర ధరలు అదుపులేక రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలులేక, రాష్ట్రానికిపెట్టుబడులులేక,పరిశ్రమలు రాక, నిరుద్యోగులకు ఉద్యోగాలులేక "ఇదేం ఖర్మ"అంటూ ఇంటింటా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం కోన సాగించారు.మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మరో పది రకాల నాసిరకం మద్యం తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దుర్భరంగా మారిందని తట్టమన్ను ఏసే పరిస్థితి లేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు దుర్వి నియోగం చేస్తూ,రాష్ట్ర ప్రయోజనాలను అబాసుపాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యవర్గ సభ్యులు కుప్పం రవీచంద్ర రెడ్డి,సుధాకర్ నాయుడు,రెడ్డెప్ప రెడ్డి,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

9న మెగా జాబ్ మేళా

- 25 బహుళ జాతీయ కంపెనీలు హాజరు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ తెలిపారు. వైఎస్ ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మేళా ప్రారంభం అవుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 25 బహుళ జాతీ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు, జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ,డిప్లొమా, డిగ్రీ , బి.టెక్, పి.జి చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9381069980 మరియు 7799587687, 9177143181 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్ తెలిపారు.

వ్యాయామ ఉపాధ్యాయులు గోవిందయ్య మృతి

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు గా పనిచేసి పదవీ విరమణ పొందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు అవుల గోవిందయ్య శుక్రవారం నాడు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఈయన వ్యాయామ ఉపాధ్యాయుడు గా అయన డ్రిల్ నిర్వహణ మరియు ఎన్నోరకాల వ్యాయామాలు ఆటలు పిల్లలకు నేర్పించి ఎన్నోరకాలు క్రీడలలో మరియు నిర్వహించిన ఆటల పోటీలలో తర్ఫీదు ఇచ్చి ఎన్నోరకాల క్రీడా పోటీలలో జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి పోటీలలో ఎన్నోరకాల మెడల్స్ బహుమతులు రావడానికి. అయన చేసిన చేయించిన క్రీడలు ఎంతో అభినందనీయం అని ప్రశంసించారు. క్రమశిక్షణకు మారుపేరు అని పూర్వ విద్యార్థులు ప్రజలు కొనియాడారు. పట్టణంలోని పలు ప్రముఖులు అభిమానులు అయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా టూరిజం కమిటీ సభ్యులుగా కొత్తిమీర ప్రసాద్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా టూరిజం కమిటీ సభ్యులుగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పాత రాయిచోటికి చెందిన వైసిపి నాయకులు కొత్తిమీర ప్రసాద్ ను నియమిస్తూ టూరిజం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్,టూరిజం అధికారులు, డిపిఆర్ఓ, ఆర్టీసీ, ఫారెస్ట్,దేవాదాయ శాఖ అధికారులతో పాటు రాయచోటి పట్టణానికి చెందిన కొత్తిమీర ప్రసాద్,మనోజ్ కుమార్‌రెడ్డిలతో పాటు రైల్వే కోడూరుకు చెందిన సుధాకర్ రాజు,పీలేరు చెందిన షాకీర్ లను కమిటి లో సభ్యులుగా చేర్చారు. ఈ సందర్భంగా కొత్తిమీర ప్రసాద్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అన్నమయ్య జిల్లాలో టూరిజం శాఖను మరింత అభివృద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీలో తనకు సభ్యత్వం కల్పించిన జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషా, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి,రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా బీసీ నాయకులు సిబ్యాల విజయ భాస్కర్, వైసీపీ సుగవసి శ్యామ్,శివశంకర్ పలువురు పాల్గొన్నారు.

డిగ్రీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలోని డిగ్రీ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని మహిళా డిగ్రీ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించి అధ్యాపకుల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలని, వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా కేడర్ రీడిసిగ్నైజేషన్ చేయాలని కోరారు. కళాశాలల్లో సిపిఎస్ ను క్రమం తప్పకుండా ప్రతి ఏడాది కొనసాగించాలన్నారు. అధ్యాపకులకు సమైక్యాంధ్ర సెలవులు మంజూరు చేయాలని, కాంట్రాక్టు అధ్యాపకుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులను రెండేళ్ల పాటు కాంట్రాక్ట్ లో ఉంచిన తర్వాత వారిని కూడా క్రమబద్ధీకరించాలన్నారు. సిపిఎస్ వ్యవస్థను రద్దుచేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హైదర్ అలీ, అధ్యాపకులు సూర్యనారాయణ రెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు లక్ష్మిరెడ్డి, విశ్రాంత అధ్యాపకులు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సంజీవరెడ్డి, వెంకటసుబ్బయ్య, నరసింహులు, వెంకట్రామిరెడ్డి, ప్రసాద్, రామ్మోహన్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు కళాశాల ఎన్ఎస్ ఎస్ విభాగపు ఆధ్వర్యంలో రాయచోటి పట్టణ తహసీల్దార్ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు యొక్క ప్రాముఖ్యత సుమరియు ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకొని విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు .తమ పరిధి లోని ప్రజలందరికీ ఓటు ఆవశ్యకతను వివరించాలని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో సామాన్యుడి గళం సమాజానికి బలం అని అవినీతి రహిత ప్రభుత్వాన్ని ,పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పాటుపడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. నవ భారత నిర్మాణానికి ప్రతి వ్యక్తి ఓటు కీలకమని అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , అధికారి కరుణాకర్ వీఆర్వోలు నవీన్, తులసి రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థినులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థినిలు వర్షిని, వైష్ణవి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి డైట్ నందు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శనలో జిల్లా వ్యాప్తంగా 65 మంది ప్రాజెక్టులు ప్రదర్శించగా 7 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయన్నారు. అందులో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వర్షిని, వైష్ణవి మానవుల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించడానికి "క్రాప్స్ అండ్ పొల్యూషన్ గార్డ్" అను ప్రాజెక్టుపై నివేదికను సమర్పించా రన్నారు. వీరికి గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మార్ల ఓబుల్ రెడ్డి వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రపంచ మానవాళిని కీటకం ఆసనాలు నుండి విముక్తి కలిగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, నబి రసూల్, శంకరయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగులు మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వీరబల్లి: నిరుద్యోగులు జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని వైయస్సార్ క్రాంతి పథం ఏపియం ఖాదర్ వలి కోరారు.డిసెంబర్ 9 వ తేదీనాడు రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుతుందని చెప్పారు.జిల్లా ఉపాధి కల్పన,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ ఆధ్వర్యంలో జరుతుందని, ఈమేళా కు 25 బహుళ జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరైతారని తెలిపారు.పదవ తరగతి నుండి పిజి చదివి,వయసు 18 నుండి 28 సంవత్సరాలు ఉండాలన్నారు.విద్యార్హతల పత్రాల,ఆధార్ జిరాక్స్ లు,రెండు కలర్ ఫోటోలతో హాజరుకావాలన్నారు.వివరాలకు 98499 00973 మరియు 9000404705 నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు.

టిబి యూనిట్ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో షణ్ముఖ రెడిమేడ్స్ అధినేత లయన్ కిషోర్ కుమార్ రెడ్డి కుమారుడు సాయి నవనీత్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం టిబి యూనిట్ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. దాతల సహకారంతో టిబి రోగులకుపౌష్టిక ఆహారాన్ని సహాయం చేయడం హర్షణీయమని యూనిట్ సూపర్వైజర్ మల్లికార్జున అన్నారు.అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవడంలో సమతుల్యత వైవిధ్యం పరిమితింగా ఉండగలగలరన్నారు. సుతిమించిన స్థాయిలో క్యాలరీలు లేదా ఒకే తరహా పోషకాన్ని అతిగా తీసుకోకుండా వైవిధ్య భరితమైన ఆహారాన్ని తీసుకోవాలనే వైద్యుల సలహాలు పాటించాలని తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ హరినాథ్ రెడ్డి, దాత షణ్ముఖ రెడిమేడ్స్ అధినేత లయన్ కిషోర్ కుమార్ రెడ్డి కోశాధికారి లయన్ రాత్నమాచారి, జోన్ కో ఆర్డినేటర్ లయన్ చాన్ బాషా,లయన్ రామ్మోహన్ రెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ గంగన్న, నగేష్, షణ్ముఖ రెడిమేడ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీబీ పేషెంట్‌కు పౌష్టికాహారం వితరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు టీబీ పేషెంట్ కు హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటరమణ పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ పేషెంట్ ని దత్తత తీసుకొని ఆరు నెలలకు సరిపడే పౌష్టికాహారం అందజేస్తామన్నారు. పాత రాయచోటికి చెందిన పేషెంట్ కు ధైర్యం చెప్పి మా సేవా సంస్థ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా మా హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ సేవలను విస్తరింప చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గౌరవసలహాదారులు శశిధర్, శ్రీనివాసులు రాయచోటి టిబి యూనిట్ ల్యాబ్ సూపర్వైజర్ గంగన్న పాల్గొన్నారు.

వేడుకగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - రాజంపేట: మండలంలోని వరదయ్య గారి పల్లి పంచాయతీలో వెంకటపల్లి అరుంధతవాడలో శుక్రవారం ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహాయ నిధి రూ 10 లక్షలతో నిర్మించిన శ్రీ సీతా రామ అంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వెంకటపల్లి గ్రామస్తులు మరియు మహిళలు ఎమ్మెల్యే మేడా కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల ద్వారా మానసిక ప్రశాంతత, ప్రజల సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వరద గారి పల్లి సర్పంచ్ యన్. శ్రీహరి, ఎంపీటీసీ పాలేటి నాగార్జున ,ఉపసర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ రెడ్డయ్య నాయుడు, వార్డ్ మెంబర్ నరసయ్య , రెడ్డమ్మ, గోపి, సుష్మ, రామయ్య , హరి, వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి పెంచలయ్య, పాపయ్య , బుజ్జయ్య , పాలేటి రామచంద్ర,కామినేని జగదీష్, వెంకటేశ్వర్లు కామినేని చీరల, సుబ్బరాయుడు , రాష్ట్ర రోడ్డు శాఖ డైరెక్టర్ గుల్జార్ భాష, మందిరం గంగిరెడ్డి, గుడ్లూరు ఉపసర్పంచ్ ముమ్మడి మదన్మోహన్ రెడ్డి, రాజంపేట గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, పాలగిరి మల్లికార్జున్ రెడ్డి,కొరుముట్ల హరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

శవన సురేష్ నాయుడు మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి: టీడీపీ

విశాలాంధ్ర - రాజంపేట: ఇటీవల మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి లో అనుమానాస్పదంగా మృతి చెందిన టిడిపి నాయకుడు శవన సురేష్ నాయుడు మృతి పై నిష్పక్షవాతం గా విచారణ జరిపించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బనసయ్య నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శవన సురేష్ నాయుడు మృతి చెంది వారం గడుస్తున్న ఇప్పటివరకు విచారణ చేపట్టలేదు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అధర్మ పాలన నడుస్తుందని విమర్శించారు. నీతి న్యాయములు మంట కలిశాయని, దౌర్జన్యాలు దుర్మార్గాలు అధికమయ్యాయి అన్నారు.సురేష్ మరణం తర్వాత అంత్యక్రియలు కార్యక్రమం లో పాల్గొనడానికి వారి బంధు మిత్రులే ఎందుకు ముందుకు రాలేదని కొందరు అభిప్రాయపడ్డారని అయితే, ఆ అభిప్రాయాల వెనుక కుట్ర దారులకు భయపడి ముందు ఎవరు ముందుకు రాకపోయినా, ఆ తరువాత జరిగిన పరిణామాల్లో వారి బంధుమిత్రులందరూ అంత్యక్రియలో పాల్గొని మిగిలిన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. సురేష్ పొడవాటి మనిషి చిన్న నీటి గుంతలో ప్రాణం పోవడం ఏంటి విచిత్రంగా విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడితే తెలుగుదేశం పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోమన్నారు. కష్ట సమయంలో కూడా కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.శవర సురేష్ పై జరిగింది హత్య అని దానికి సంబంధించిన అధికారులు అధికార పార్టీ కొమ్ము కాయకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నేరస్తుల్ని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంద శ్రీనివాసులు, రాంనగర్ నరసింహ పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు:-తల్లి బిడ్డ సంక్షేమం దృశ్య ప్రతి గర్భిణి స్త్రీలు ఆరోగ్య పరీక్షల్లో భాగంగా మధుమేహం, అధికరక్తపోటు, ఆల్బుమిన్, మరియు హెచ్.ఐ. వి.నిర్ధారణ పరీక్ష కూడా విధిగా చేసుకో వాలని హెల్త్ఎడ్యుకేట ర్కొండయ్య గర్భిణీస్త్రీలకు సలహాలిచ్చారు.శుక్రవారం పి.హెచ్.సి.తలుపుల పరిధిలోని కె.వడ్డిపల్లి, ఒంటిల్లు గ్రామాల్లో కొండయ్య గర్భిణి స్త్రీలకు ఆరోగ్య విద్య కార్యక్రమంలో భాగంగా పలు సూచన సలహాలు తెలుపుతూ..వ్యాధులకు చికిత్స ఒకటే కాకుండా ,వ్యాదులు రాకుండా తీసుకునే నివారణ చర్యలు చక్కటి ఫలితాలిస్తుందని, అందులో భాగంగా ప్రతి గర్భిణి స్త్రీ అన్ని ఆరోగ్య పరీక్షలతో పాటు హెచ్.ఐ.వి. పరీక్షలు చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతురాలుగా నిర్ధారించుకోవాలని,లేనిచో తల్లికివుండే ప్రతి ఆరోగ్య సమస్య బిడ్డకు సోకే ప్రమాదం లేకపోలేదని,కావున గర్భిణి స్త్రీకిహెచ్.ఐ.వి.నిర్ధారణ అయినచో గర్భిణీస్త్రీలకు ఎ.ఆర్.వి.మందులు ఇస్తే పుట్టబోయే బిడ్డకి వైరస్ సంక్రమిం చదని, తొలి దశలో వ్యాధి గుర్తించి బలమైన ఏ.ఆర్.టి. మందులు వేసుకోవడం మొదలిడితే తల్లికివ్యాధినియంత్రణలోఉంటుందని,)సందేహాలు, సలహాలకొరకు దగ్గర్లోని ఐ.సి.టి.సి. సెంటర్ సందర్శించ వచ్చునని ఇక్కడ విషయం గోప్యత పాటించడం జరుగునని,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు.

టిడిపి విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - మదనపల్లె : తెలుగు దేశం పార్టీ విధానాలను ప్రజలకు బలంగా తీసుకెళ్లామని రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పిలుపు నిచ్చారు.రైల్వే కోడూరులోని నాయకులకు, మండల పార్టీ నాయకులకు,బూత్ కన్వీనర్లకు క్లస్టర్ ఇంచార్జ్ లకు,బూత్ ఏజెంట్లకు పట్టణంలోని తేజ కళ్యాణ మండపం నందు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇంచార్జి కస్తూరి విశ్వనాథం నాయుడు,అర్ టీఎస్ ట్రైనర్లుగా రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,తెలుగు ప్రొఫెషనల్ వింగ్ జోన్ అధ్యక్షులు సునీల్ కుమార్,శివకుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇదేం ఖర్మ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, క్షేత్రస్థాయిలో అర్హులకు జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ,వారికి న్యాయం చేసే విధంగా ఒత్తిడి తీసుకు వస్తామన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాగరాజా యాదవ్,సీనియర్ నాయకులు నీలకంఠయ్య, జనార్ధన్ నాయుడు,తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేకే చౌదరి,తెలుగు యువత ఆయుబ్ బాషా,రైల్వే కోడూరు టీపీడబ్ల్యు జయకృష్ణ యాదవ్, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి పూస చంద్ర మోహన్ రెడ్డి, బాలక్రిష్ణ యాదవ్,అనిత దీప్తి,అనిత, మెహతజ్,బిసి సెల్ అంజి,అలం వలి పాల్గొన్నారు.

అరాచక పాలన అంతానికే 'ఇదేం ఖర్మ': నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం"ఇదేం ఖర్మ" రాష్ట్రానికి పేరుతో, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అంతమొందించేందుకే ఇంటింటా కరపత్రాలతో కార్యక్రమం చేపట్టారు. ఆయన కామాటం పల్లి రామాలయంలో పూజలు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.టీడీపీనాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాలు ప్రజా ప్రతినిధులు,క్లస్టర్, యూనిట్ సభ్యులతో పట్టణంలోని కామాటం పల్లిలో ఇంటింటా కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్స రాలుగా వైకాపా ప్రభుత్వంలో దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా, రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో కూరుకు పోయిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.నిత్యావసర ధరలు అదుపులేక రైతులు పండించే పంటకు గిట్టుబాటుధరలులేక,రాష్ట్రానికి పెట్టుబడులులేక,పరిశ్రమలు రాక, నిరుద్యోగులకు ఉద్యోగాలులేక "ఇదేం ఖర్మ"అంటూ ఇంటింటా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం కోన సాగించారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మరో పది రకాల నాసిరకం మద్యం తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దుర్భరంగా మారిందని తట్టమన్ను ఏసే పరిస్థితి లేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు దుర్వి నియోగం చేస్తూ,రాష్ట్ర ప్రయోజనాలను అబాసుపాలు చేస్తున్నారని అన్నారు.జగన్ రెడ్డి తప్పులను ప్రశ్నించే ప్రజలపైనేదాడులుచేయించడం,మహిళలమానప్రాణాలకు రక్షణ లేకుండా పోవడం, ప్రతిపక్ష పార్టీల పై అక్రమ కేసులు పెట్టి వేధించడం, ప్రతిపక్ష నాయకులను బూతులతో దూషించడం, సాక్షాత్తు వైసిపి మంత్రులు, పార్లమెంటు సభ్యులు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడంఇటువంటి ఇబ్బందులు అన్ని తొలగి రామ రాజ్యం రావాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, రాష్ట్రానికి పట్టిన జగన్ రెడ్డి దరిద్రాన్ని, ఖర్మని వదిలించాలని, తిరిగి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేయాలని, రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన అవసరం ప్రజల చేతుల్లోనే ఉందని, ప్రజలు గమనించాలని అన్నారు.ఆయన ప్రతి ఇంటికి తిరిగి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, అందరూ సహకరిస్తే సహాయంగా ఉంటానని అన్నారు.

అంగన వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-రామాపురం : మండలం, నీలకంఠరావు పేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్ల కు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన నీలకంఠరావుపేట గ్రామంలో అంగన్వాడి (తెలుగు ఉర్దూ) రెండు సెంటర్లకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై. మాట్లాడుతూ గ్రామస్థులు కోరిక నెరవేరిందని, గతంలో అనేక సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో అంగన్వాడి సెంటర్ ను కొనసాగించడం జరిగిందన్నారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి నాడు-నేడు క్రింద శాశ్విత అంగన్వాడి సెంటర్ల నిర్మించడానికి నిధులను మంజూరు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు వైస్సార్సీపీ నాయకులు ,మార్కెట్ చేర్మెన్ కర్ణపు విశ్వనాధ్ రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ,సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, రిటైడ్ విఆర్ఓ సుబ్బారెడ్డి, సహదేవ రెడ్డి.అయూబ్ ఖాన్, రామ సుబ్బారెడ్డి. పురుషోత్తం రెడ్డి.జనార్ధన్ రెడ్డి ఇంతియాజ్,మదన్ మోహన్ రెడ్డి, జఫ్ఫార్,చెన్నారెడ్డి. పిఎస్టియు రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ హుక్ దర్బార్. మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు పరిశీలన

విశాలాంధ్ర -రామాపురం : మండలంలోని బండపల్లి పంచాయతీలోని పుత్తుకూరుపల్లి గ్రామం సర్వేనెంబర్ 75/2లో 6-02 ఎకరముల సంబంధించిన భూమి గ్రామ కంఠంలో ఉండగా కొందరు గ్రామస్తులు సదిపిరాళ్ల రాంబాబు రెడ్డి ఆన్లైన్లో నమోదు చేసుకుని ఉన్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఆమెరకు కలెక్టర్ నుంచి బండపల్లి గ్రామం సర్వేనెంబర్ 75/2 లో 6-02 ఎకరముల భూమిని పరిశీలించాల్సిందిగా తాసిల్దార్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తాసిల్దారు సత్యానందం శుక్రవారం ఆ భూమిని పరిశీలించారు. ఈ సర్వే నెంబర్ భూమి గ్రామ కంఠములో తో ఈ భూమికి సంబంధించిన నివేదికను సిద్ధం చేసి సంబంధిత ఆర్డిఓ. కలెక్టర్ కు పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిశంకర్ విఆర్ఓ అమీర్ భాష గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట డివిజన్ కేంద్రంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసి ఓటు హక్కును కల్పించాలని ఆర్డీవో కోదండరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఐదు మండలాల తాసిల్దార్లతో, రాజకీయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెలగపూడి అమరావతి సూచనల ప్రకారం 18 సంవత్సరాల పైన ఉన్నటువంటి ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు సేకరించి నూతన ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏవో శిరీష, రాజంపేట తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోసాల దేవి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాల శాంతయ్య, జనసేన నాయకులు నాగేంద్ర, సిపిఐ నాయకులు రైల్వే కోడూరు కార్యదర్శి చిన్నయ్య, పండు గొల్ల మణి, సిపిఎం రైల్వే కోడూరు నాయకులు జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు వీరబల్లి కేజీబీవీ బాలికలు

విశాలాంధ్ర - వీరబల్లి : రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల కు వీరబల్లి కేజీబీవీ బాలిక లు ఎంపికైనట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరి తెలిపారు. అన్నమయ్య జిల్లా డైట్ కేంద్రం నందు గురువారం జరిగిన సైన్స్ ఫేర్ లో పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థులు పూజిత, హర్షిత లు పాల్గొన్నారన్నారు.. ప్రకృతి సంపదతో మన ఆరోగ్యం కాపాడుకోవడం అన్న ప్రాజెక్టు ను ప్రదర్శన చేయడం జరిగిం ధన్నారు.. గైడ్ టీచర్ గా సుభాషిణి వ్యవహరించినట్లు తెలిపారు.. వీరు గూడూర్ లో ఈ నెల 9వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారని చెప్పారు.. పాఠశాల బాలికలు రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం పట్ల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరి,, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రానించాలని విద్యార్థులకు సూచించారు.

అంగ రంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర-లక్కిరెడ్డి పల్లె : మండల పరిధిలోని రామాపురం మార్గంలోని నామాల గుట్టపై రాత్రి 8 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో గురు స్వాములు వెంకటేష్ , గంగయ్య , నరసింహారెడ్డి, గంగరాజు, నాగేంద్ర బాబు సుధీర్,గంగరాజు లు అయ్యప్ప స్వామి భక్తులందరూ వందలాది మందితో అయ్యప్ప స్వామి పడిపూజ ను ఎంతో ఘనముగా నిర్వహించారు. నామాల గుట్ట అయ్యప్ప స్వామి భక్తులతో అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అయ్యప్ప స్వామి భజనలతో భక్తులు పరవశించిపోయారు. అనంతరం వందలాది మంది భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు . పూజకు వచ్చిన గురుస్వాములు అయ్యప్ప స్వామి భక్తులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజను ఎంతో ఘనంగా నిర్వహించారని శ్రీధర రాజు స్వామికి ,వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి తోడై ఉండి అన్ని విధాల చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నామని భక్తులు అన్నారు. ఈ పూజలో అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికార బలంతో రైతులపై ఆంక్షలా!

రియల్ దందాతో రైతులకు తీరని నష్టం- ఓ నాయకుడు గుట్టలను మింగేసినప్పుడు అధికారులకు కనపడలేదా?

విశాలాంధ్ర - సుండుపల్లె : అధికార బలంతో రైతులపై ఆంక్షలు ఎందుకని అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు వాపోతున్నారు. మండల కేంద్రానికి సమీపంలోని కూతవేటు దూరంలో అగ్రహారం గుట్ట సమీపంలో అగ్రహారం గుట్టను చదును చేసి రియల్ దందా చేయడంతో స్థానిక రైతులు మేకల ఖాదర్బాషా, బేబీకి చెందిన వ్యవసాయ భూమి వ్యవసాయానికి వీలుకాకుండా మారిందని మట్టితోలి చదును చేసుకుంటామని అనుమతులతో మట్టితోలి చదువులు చేయడం ప్రారంభించారు. ఇదే అదునుగా భావించిన ఓ ప్రజా ప్రతినిధి అధికారులను పంపించి వ్యవసాయ భూమిని చదును చేయకుండా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేశారని విమర్శలు రావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. రైతులకు అండగా నిలిచిన వైకాపా నేత సీనియర్ నాయకుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డిని మరియు వారి అనుచర గణాన్ని, మైనార్టీ నాయకులను అదః పాతాళానికి తొక్కేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శలు గుప్పుమంటున్నాయి. స్థానిక అధికారులకు వినతి పత్రాలు అందించి మట్టి తోలుకోవడం కూడా పాపమా అని మండల మైనార్టీ రైతులు అయోమయంలో పడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. సర్వసభ్య సమావేశంలో ఏకంగా ఎమ్మెల్యే మట్టి తోలుకున్న రైతులకు ఇబ్బందులు పెట్టకూడదని హుకుంజారీ జారీ చేశారు. అయితే అజయ్ రెడ్డి అనుచరులైన రైతులు వ్యవసాయ అవసరాలకు మట్టి తోలుకోవడం నేరంగా మారిందా... అని మండల రైతులు ప్రజలు అయ్యో మయ్యంలో పడ్డారు. సుండుపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలాజీ రైతుల కోరిక మేరకు వ్యవసాయ భూమిని పరిశీలించి మట్టి తోలుకునేందుకు ఆ అర్హులని అనుమతులు ఇచ్చినా కూడా ప్రజా ప్రతినిధి ఆదేశాలతో మళ్లీ రైతులకు ఇబ్బందులు పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. వారి అనుచరులు మట్టి తోలుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడం తప్పు లేనప్పుడు సామాన్య రైతులు పంట పొలాల కోసం పరిమితికి లోబడి మట్టి తోలుకుంటే ఆంక్షలు పెట్టడం ఏమిటని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా ఓ ప్రజా ప్రతినిధి తీరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదంలో ఉందని వైకాపా నాయకులే బహిర్గతంగా చెప్పుకోవడం గమనార్హం.